క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్షలు



దీక్షలో మాలమహానాడు ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన దీక్షలు బుధవారంనాటికి 38వ రోజుకు చేరుకున్నాయి. అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ దీక్షలో మాల మహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.డివిజన్‌గా ఏర్పాటు చేసేవరకు విశ్రమించమని, ఆందోళన తీవ్రతరం చేస్తామని అఖిలపక్షం నేతలు ప్రకటించారు. ఈ దీక్షలకు యువజన సంఘాలు, కుల సంఘాలు, వ్యాపారవర్గాల వారు, పలు పార్టీల కార్యకర్తలు మద్దతు ప్రకటించారు.

పునరుద్ధరణ పనులు ప్రారంభం


బాలాలయం పనుల్లో పూజారులు, కమిటీ సభ్యులు

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలోని పురాతన శ్రీ రామాలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా బుధవారం బాలాలయం పనులకు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్‌లు శంకుస్థాపన చేశారు. బాలాలయ నిర్మాణం చేపట్టి అందులో తాత్కాలికంగా శ్రీ సీతారామచంద్రుల విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. అనంతరం ఆలయాన్ని నూతనంగా నిర్మిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కందుకూరి రవీందర్, జశ్వంత్, అన్నారం సత్యనారాయణ, మురళి, రాగం శ్రీనివాస్, గుజ్జరి అనిల్, గుజ్జరి శ్రీనివాస్, పురోహితులు ప్రవీణ్‌శర్మ, రామాచారి, మహేశ్‌శర్మ, క్రిష్ణశర్మ,రాకేష్‌శర్మ, కిషన్‌రావు, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటా


నగదు, నిత్యావసర సరుకులు అందిస్తున్న మహేష్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా ఉంటానని జెడ్పీటీసీ సభ్యుడు పబ్బ మహేష్‌గుప్తా అన్నారు. బుధవారం శివ్వంపేటకు చెందిన నిరుపేద కమ్మరి ముత్యాలమ్మ, పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి మధు, గంగాయిపల్లికి చెందిన సాయిలు కుటుంబాలను పరామర్శించి రూ. 5 వేలచొప్పున ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. అల్లీపూర్‌కు చెందిన అవంతిక, పోతులబోగూడ గ్రామానికి చెందిన మంగలి స్వరూప వివాహాలకు రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పవన్‌గుప్తా, శ్రీనివాస్, శరబయ్య, ముద్దగాల రాజు, అశోక్, శివకుమార్, స్వామి పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ


రికార్డులను చూస్తున్న ఎస్పీ రోహిణీ

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని రేగోడ్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. శాంతిభద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట అల్లాదుర్గం సీఐ జార్జి, ఏఎస్ఐ మల్లయ్య ఉన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): చేగుంట టు గజ్వేల్ రహదారి పనులను ఎమ్మెల్యే రఘునందన్‌రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు శిథిలమై వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతు పనులు చేయిస్తున్నట్టు తెలిపారు. చేగుంట శివారులో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు.

అసలే గుంతలు.. ఆపై దుమ్ము లేస్తూ

అమ్మో మెదక్ - బొడ్మట్‌పల్లి రోడ్డు

పాపన్నపేట(మెదక్): మెదక్ -బొడ్మట్‌పల్లి రూట్‌లో ప్రయాణమంటేనే హడలిపోతున్నారు. రోడ్డు శిథిలమవుతుండడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయినా రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

- ఎల్లాపూర్ బ్రిడ్జిపై బీటీ రోడ్డు సరిగ్గా లేక, నీరు నిలుస్తోంది. దీంతో వాహనదారులకు దారి తెలియక అవస్థలు పడుతున్నారు.
- కొత్తపల్లి అనంతుని వాగుపై బ్రిడ్జి నిర్మించినా, ఇరు పక్కలా మట్టి రోడ్డు వేసి వదిలేశారు. దీంతో వాహనాలు వచ్చినప్పుడల్లా దుమ్ము లేస్తోంది. వెనుక వచ్చే వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల కంట్లో దుమ్ము పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.
- బ్రిడ్జి దాటగానే యూసుఫ్‌పేట వరకు రోడ్డంతా నిలువునా చీలి, గుంతలు పడ్డాయి. గుంతలు ఎత్తు వంపులు ఉండటంతో రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగంతో వచ్చే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది.
- పాపన్నపేట బారాఖానల వద్ద బ్రిడ్జి సైడ్ వాల్ రాళ్లు ఎత్తుకు పోయారు. మాలగుట్ట వద్ద రాళ్ల మొత్తం ఎత్తుకు పోవడంతో అసలు బ్రిడ్జి ఆనవాళ్లు లేకుండా పోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.


కొత్తపల్లి బ్రిడ్జికి ఇరుపక్కలా ఉన్న మట్టి రోడ్డు

వంటావార్పుతో వీఓఏల నిరసన


వీఓఏల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

మెదక్ కలెక్టరేట్: డిమాండ్ల సాధన కోసం వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీఓఏలు వంటావార్పు నిర్వహించి శిబిరంలో భోజనాలు చేసి నిరసన తెలిపారు. వీరికి మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా వీఓఏలకు కేవలం రూ.3900లు ఇవ్వడం అన్యాయమన్నారు. డిమాండ్ల సాధన కోసం వీఓఏలు 17రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్‌తోపాటు జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన వీఓఏలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొలకలొస్తున్న ధాన్యం


తిమ్మాపూర్‌లో మొలకలు వచ్చిన ధాన్యం

కౌడిపల్లి(నర్సాపూర్): తడిసిన ధాన్యం మొలకలు వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఇటీవల మండలంలోని వివిధ గ్రామాల్లో 29 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారభించింది. అయినప్పటికీ కొనుగోలు మాత్రం పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. వర్షంతో ధాన్యం తడిసిపోవడం.. రైతులు ఆరబెట్టడంతోనే సరిపోతుంది. పగలు ఆరబెట్టడం రాత్రి వర్షంతో తడిసిపోవడంతో అడుగున ఉన్న ధాన్యం మొలకలు వస్తుంది. త్వరగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు కోరుతున్నాయి.

◆ **పంట నష్టం వివరాల సేకరణ**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు సేకరిస్తున్నారు. బుధవారం గోపని వెంకటాపూర్, వీరోజిపల్లి తదితర గ్రామాల్లో ఏఈఓలు స్వాతి, మమతలు క్షేత్రస్థాయిలో వివరాలను సేకరించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి శంకుస్థాపన


పెద్దమ్మతల్లి ఆలయ శంకుస్థాపనలో మంజుల తదితరులు

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని అప్పాజీపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ మంజుల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలం ఝాన్సీలక్ష్మి, ముదిరాజ్ నేతలు ధనరాజ్, సిద్దిరాములు, సంతోష్‌కుమార్, వెంకటాపూర్ సర్పంచ్ కిష్టయ్య, పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ యాద య్య, కాశీనాథ్, నర్సింలు, గోపాల్ పాల్గొ న్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


తూప్రాన్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గౌడ సంఘం నేతలు

తూప్రాన్: పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రహదారిపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల తరహాలో కల్లుగీత వృత్తిదారులకు బీమా పథకం వర్తింపజేస్తూ సీఎం ప్రకటన చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీశైలంగౌడ్, మెదక్ జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు బొంది వెంకట్ గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్లు దుర్గారెడ్డి, రాజు, రామకృష్ణయ్యగౌడ్, రవీందర్‌గౌడ్, కృష్ణగౌడ్, నాగరాజ్‌గౌడ్, మహేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో...

నిజాంపేట (మెదక్): మండల కేంద్రంలో బుధవారం గౌడ కులస్తులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, వెల్దుర్తి వెంకటేశ్, పర్శాగౌడ్, చిరంజీవి గౌడ్, ప్రశాంత్‌గౌడ్, తిర్మల్ గౌడ్, నర్సాగౌడ్, యాదగౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

చిలప్‌చెడ్‌లో...

చిలప్‌చెడ్(నర్సాపూర్): సీఎం కేసీఆర్ గీత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాదబీమా ప్రకటించడంపై ఉపసర్పంచ్ సుధాకర్, గౌడ సంఘం సభ్యులు యాదగౌడ్, రవీందర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం చిట్కుల్‌లో గౌడ సంఘం సభ్యులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం


కరాటే శిక్షణలో విద్యార్థులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిక్షణలో భాగంగా ఉన్నత పాఠశాలలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కరాటే శిక్షణ ఉంటుందన్నారు. పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని, 8 నుంచి 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

రైతులకు అండగా ఉంటాం


ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న రమేశ్ కుమార్

కొల్చారం(నర్సాపూర్): ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా తూకం వేయించి, రైస్ మిల్లులకు రవాణా అయ్యే వరకు రైతులకు పూర్తి అండగా ఉంటామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్ కుమార్ భరోసా ఇచ్చారు. బుధవారం మండలంలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో పంట నష్టపోయిన వారికి ప్రభుత్వం ఇప్పటికే ఆదుకుంటామని భరోసా ఇచ్చిందన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని.. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట సంఘం డైరెక్టర్లు, సీఈఓ నవీన్, సిబ్బంది ఉన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలకు వినతి

నర్సాపూర్: నర్సాపూర్ మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్గా పనిచేస్తున్న మురళిపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహీర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అప్పాజీపల్లి సురేష్ తదితరులు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న డ్రైవర్లను తన సొంత పనులకు వాడుకుంటున్నారని, చెప్పినట్టుగా వినకపోతే డ్యూటీ పరంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కమిషనర్ వెంకట్‌గోపాల్ స్పందిస్తూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉదంతాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తా న న్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత సెంటర్ కోఆర్డినేటర్ ప్రకాష్ సూచించారు. బుధవారం కౌడిపల్లి మండలం ధర్మాసాగర్‌లో ఉపాధి హామీ కూలీలకు సైబర్ నేరాలు, ఎస్‌బీఐ సేవలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని చెప్పారు.ఆన్‌లైన్‌లో బ్యాంక్ లావాదేవిలు, షాపింగ్ కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ ఆసీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

అర్హులు కంటి పరీక్షలు చేయించుకోవాలి


కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని రాజిపేటలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటు అద్దాలు పంపిణీ చేస్తారని, అవసరం ఉన్న వారికి అపరేషన్లు సైతం చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగంగౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు సార రామాగౌడ్, ఉపసర్పంచ్ మాదవి శివ, సొసైటీ డైరెక్టర్ మల్లేశం, డాక్టర్ శివ, ఏఎన్ఎం రేణుక, తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్‌క్యాంపును సందర్శించిన అధికారులు


విద్యార్థులు పలు సూచనలు చేస్తున్న భీమయ్య

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో స్పెర్క్‌లెస్ సమ్మర్ క్యాంపు కొనసాగుతోంది. బుధవారం ఈ క్యాంపును జిల్లా సమన్వయ అధికారి వరలక్ష్మి, మెదక్ వెస్ట్ (ఆర్సీఓ) భీమయ్య సందర్శించారు. విద్యార్థులకు నేర్పిన అంశాలు వేదగణితంలో చతురస్రాలు, చదరపు సంఖ్యలు, డివిజబిలిటీ నియమాలు, సంగీతంలో శాస్త్రీయ పాటలు, ఫోక్ - సెమీ క్లాసికల్ సాంగ్స్, జానపద పాటలు, అలంకారములు, పాశ్చాత్య నృత్యంలో పాటలు, సీక్వెన్స్‌పై కొరియోగ్రఫీ, బ్లైండ్ ఫోల్డ్ సీక్వెన్స్ లెవెల్స్, జీవన నైపుణ్యాలలో ఆహారం, పోషణ, ఫుడ్ బైట్స్, వర్క్ షీట్స్‌లను నేర్పించారు. నాలెడ్జ్ పాట్నర్స్ నాగమణి, నాగలక్ష్మి, సరిత, రజిత, ప్రణవ, జాన్సన్‌లు విద్యార్థులకు అర్థం అయ్యేటట్టుగా నేర్పిస్తున్నారని భీమయ్య తెలిపారు.

రైతులకు అండగా ప్రభుత్వం

శివ్వంపేట(నర్సాపూర్): రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుండ్లపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని.. రైతులు అధైర్యపడొద్దని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ ఇందిర, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్‌లో తిప్పలెన్నో...

టాయిలెట్స్ లేక రైతులు, ప్రజలకు తప్పని ఇబ్బందులు



నర్సాపూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం.

నర్సాపూర్: తహసీల్దార్ కార్యాలయం వద్ద కనీస వసతులు లేక కార్యాలయానికి ఆయా పనుల కోసం వచ్చే ప్రజలతో పాటు ధరణి పోర్టల్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో రోజు పదుల సంఖ్యలో రైతులు వస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఒకే రోజు ఎక్కువ మంది స్లాట్ బుక్ చేసినప్పుడు, తమ వంతు వచ్చే వరకు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. కాగా కార్యాలయంలో టాయిలెట్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్లు , ఇతర పనుల నిమిత్తం ఆఫీసుకు వచ్చే మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ ఆంజనేయులును వివరణ కోరగా తమ కార్యాలయానికి సొంత భవనం లేదని, ఇతర శాఖకు చెందిన భవనాన్ని వినియోగిస్తున్నామన్నారు. రెండు టాయిలెట్స్ ఉన్నాయని, ఒకటి సిబ్బంది వినియోగిస్తుండగా, మరో దానిని ఆఫీసుకు వచ్చే ప్రజలు వాడుకుంటున్నారన్నారు. ఇంకో టాయిలెట్ నిర్మించేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతానన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేడు కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రమైన శివ్వంపేట, చిన్నగొట్టిముక్ల, తిమ్మాపూర్, అల్లీపూర్, చెన్నాపూర్, ఎదుల్లాపూర్ గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభిస్తారని చెప్పారు.

◆ **కులవృత్తులకు అండగా ప్రభుత్వం**

శివ్వంపేట(నర్సాపూర్): రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అండగా ఉందని జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు రమణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్ అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నెక్లెస్ రోడ్డులో బుధవారం నీరా కేఫ్ ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు.

◆ **తహసీల్దార్‌కు వినతి**

మనోహరాబాద్(తూప్రాన్): తమకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించేలా చూడాలని తహసీల్దార్ భిక్షపతికి మండల వీఓఏలు వినతిపత్రం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో వీఓఏలు దీక్షానంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి అనురాధ, కోశాధికారి దీప, నవనీత, మంజుల, అనసూయ, అమృత, సునంద, కల్పన, దేవి, పద్మ, లక్ష్మీ, సంధ్య, సంగీత, సునీత, స్వాతి, మమత పాల్గొన్నారు.

◆ **గిరిజన విద్యార్థినికి ఆర్థిక సాయం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్‌తండాకు చెందిన ధరావత్ కార్తీక ఇంటర్నేషనల్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కాగా, నిజాంపేట ఎంపీటీసీ మాజీ సభ్యుడు తమ్మల రమేష్ రూ.5116 ఆర్థిక సహాయం అందించారు. సంగారెడ్డికి చెందిన బన్సీలాల్‌నాయక్ కూడా రూ.5000 అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ప్రోత్సాహం అందించాలని కార్తీక కోరారు.

◆ **చిట్కుల్ ఇన్‌చార్జ్ ఏఈఓగా రమ్య**



చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ క్లస్టర్ ఇన్‌చార్జి ఏఈఓగా రమ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. కొల్చారం ఏఈఓ గా విధులు నిర్వర్తిస్తూనే చిట్కుల్ ఇన్‌చార్జి ఏఈఓగా బాధ్యతలు తీసుకున్నారు. అంతకుముందు ఉన్న ఏఈఓ కృష్ణవేణి సెలవులో ఉంది.

అన్నదానం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కామా రం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.ముత్యంరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట సహకార సంఘం చైర్మన్ ఆర్.అంజిరెడ్డి, డీసీసీ కార్యదర్శి శ్రీమన్‌రెడ్డి, కామారం సర్పంచ్ పూలపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ రామ్‌చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి దొంతి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటీ 10 రోజుల పాటు బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా నిత్య పూజ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయ పూజారి గోపాలశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం


సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేసున్న సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సీఎం కేసీఆర్ పేదలను ఆదుకుంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చెప్పారు. మంగళవారం నర్సాపూర్, హత్నూర మండలాల్లోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను బుధవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్‌ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల కల సీఎం కేసీఆర్ చొరవ, మంత్రి హరీశ్‌రావు సహకారంతో నెరవేరుతోందని ప్రతాప్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రూ.3.81కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీకి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, ఆర్టీసీ డీఎం సురేఖ, బీఆర్‌ఎస్ గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాగా అనారోగ్యంతో బాధపడుతున్న కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి కొమ్ము యాదగిరితోపాటు మరొకరికి రూ.లక్ష చొప్పున ఎల్‌ఓసీలను పట్టణంలోని సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో ప్రతాప్ రెడ్డి అందజేశారు.